అర్హులకు వంద శాతం పథకాలు

• ఎంపీ రంగయ్య, ఎమ్మెల్యే వైవీఆర్



లబ్ధిదారుడికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, ఆర్డీఓ రవీంద్ర

గుంతకల్లు: అర్హులకు వందశాతం పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని 25వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ జగన్న ప్రభుత్వం వచ్చిన వెంటనే అవినీతి, సిఫారసులకు తావులేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లోనే డబ్బు వేస్తున్నారన్నారు. జగనన్న సురక్ష ద్వారా అర్హులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వైవీఆర్ మాట్లాడుతూ అర్హత ఉండి సాంకేతిక, ఇతర కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందిన వారికి జగనన్న సురక్ష ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. 14 ఏళ్ల సీఎంగా, 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉందని చెప్పుకునే చంద్రబాబు ఏ ఒక్క పథకమైన గుర్తిండిపోయేలా ప్రజలకు అందించారా? అని ప్రశ్నించారు. జగనన్న అమ్మఒడి, రైతు భరోసా, సచివాల వ్యవస్థ, నాడు–నేడు కింద ప్రభుత్వ బడులు, ఆస్పత్రుల అభివృద్ధి.. ఇలా ఎన్నో పథకాలు ప్రజల మదిలో చిరస్థాయిగా గుర్తుండిపోతాయన్నారు. చంద్రబాబు మరోసారి ఆచరణకు సాధ్యంకానీ హామీలను గుప్పిస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. కమిషనర్ మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్.రామలింగప్ప, ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ జింకల రామాంజినేయులు, కౌన్సిలర్ చాంద్‌బాషా, నాయకులు మస్తాన్, నూర్‌నిజామి, త్యాగ్యారాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమ కోసం జగనన్న తపన

గుంతకల్లు రూరల్: నిరంతరం ప్రజా సంక్షేమం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తపిస్తుంటారని, అలాంటి వ్యక్తి సీఎం కావడం అదృష్టమని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కసాపురం, నెలగొండ గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం 180 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఆర్డీవో రవీంద్ర, మండల స్పెషలాఫీసర్ మధుసూదన్‌రావు, తహసీల్దార్ రాము, ఎంపీడీవో వెంకటరమణప్ప, ఎంపీపీ బీవీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప, సర్పంచ్ రాయల్ అనిత, పాటిల్ భాగ్యమ్మ, ఎంపీటీసీ జ్యోతి, సింగిల్ విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, మాజీ సర్పంచ్ తిక్కస్వామి, మండల కన్వీనర్ మోహన్‌రావు, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: స్థానిక 4వ వార్డు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 651 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. 39 మందికి ఆధార్, మొబైల్ అప్డేషన్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్ పర్సన్లు బిందె వరలక్ష్మి, పద్మలత రెడ్డి, కౌన్సిలర్లు వరదరాజులు, ఫరూక్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐఓ వెంకటరమణ, తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పేర్కొన్నారు. శనివారం బుర్నాకుంట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 304 మందికి ధ్రువ పత్రాలను అందించారు. సచివాలయ మండల కన్వీనర్ వేణుగోపాల్, నాయకులు నాగరాజు, ఆదివానారాయణ డీటీ వెంకటేశ్వరమ్మ, ఆర్ఐ శ్రీనివాసులు, ఈఓపీఆర్‌డి నాగేశ్వరశాస్త్రి, కార్యదర్శి మధు పాల్గొన్నారు.

శింగనమల: జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ యోగేశ్వరి అన్నారు. లోలూరు, ఆకులేడు సచివాలయల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువ పత్రాలు పంపిణీ చేశారు. మండల స్పెషలాఫీసర్ సుధారాణి, సర్పంచ్ భాగ్యలక్ష్మి, సుహాసిని, ఎంపీటీసీ మురార్జీ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్‌వి నారాయణ, మండల కన్వీనర్ నగేష్, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటరమణ, నాయకులు రామాంజినేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఓబులపతి తదితరులుపాల్గొన్నారు.

గార్లదిన్నె: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం–1,2లో అధికారులు శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి సచివాలయం–1లో 193, సచివాలయం–2లో 253 ధ్రువీకరణపత్రాలు అందజేశారు. తహసీల్దార్ ఉషారాణి ఎంపీడీఓ తేజోత్స్న, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, ఎంఈఓ చంద్రనాయక్, గ్రామ సర్పంచు సుబ్బమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, జేసీయస్ మండ ల ఇన్‌ఛార్జ్ ధనుంజయ, గార్లదిన్నె ఉప సర్పంచు షేక్షావలి పాల్గొన్నారు.

యల్లనూరు: నిట్టూరు సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల స్పెషలాఫీసరు ఫిరోజ్‌ఖాన్, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి , ఎంపీపీ గంగాదేవి 132 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. ఎంపీటీసీ శ్రీదేవి, నిట్టూరు, వేములపల్లి సర్పంచులు శారద, అశోక్‌కుమార్‌రెడ్డి, మండల జేఎస్‌కే కన్వీనరు ప్రభాకర్‌రెడ్డి , తహసీల్దారు సుమతి, ఎంపీడీఓ వీరరాజు, ఎస్ఐ రామకృష్ణ, ఎంఈఓ–1,2, చంద్రశేఖర్, పరమేశ్వరరెడ్డి, ఏపీఓ షబ్బీర్‌బాష, గృహనిర్మాణశాఖ ఏఈ , పంచాయతీ రాజ్ ఏఈ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి: ప్రభుత్వ సేవలను పేదలకు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమమే జగనన్న సురక్ష అని ఆర్డీఓ మధుసూదన్ అన్నారు. శనివారం భోగసముద్రం–1, ఆలూరు గ్రామాల్లో ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలతో మాట్లాడారు. పేదలకు జగనన్న సురక్ష వరం లాంటిదని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురికి ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు, ఎంపీపీ సరస్వతి పాల్గొన్నారు.

యాడికి: జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, సీనియర్ నేత బాలా రమేష్ బాబు అన్నారు. శనివారం చందన గ్రామ సచి వాలయంలో తహసీల్దార్ అలెగ్జాండర్, లక్షుంపల్లి గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. చందనలో 439, లక్షుంపల్లెలో 202 సర్టిఫికెట్లు అందించారు. సర్పంచులు పద్మనాభరెడ్డి, నారాయణమ్మ, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, డీటీ బాలమ్మ, ఎంపీటీసీ రాగుల పార్వతి, సీఎస్‌డీటీ సూర్యనారాయణ, ఈఓఆర్‌డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రాజు, వీఆర్ఓ రామదాసు నాయకులు వెంకటరామిరెడ్డి, శివకేశవరెడ్డి, మోహన్ రెడ్డి, చలపతిరెడ్డి, భాస్కర్ రెడ్డి, కంబగిరి స్వామి, సచివాలయాల మండల కన్వీనర్ శివ్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశ పెటిందని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్ గురుమస్తాన్, గుత్తి మండల నోడల్ అధికారి విజయలక్ష్మి, ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కొత్తపేట గ్రామ సచివాలయంలో 234 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తహసీల్దార్ మహబూబ్‌బాషా, వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాముయాదవ్, సచివాలయ కన్వీనర్లు సురేష్, సుధారాణి, రామకృష్ణ పాల్గొన్నారు.

పామిడి: రామరాజుపల్లి సచివాలయ ఆవరణంలో సర్పంచ్ డీపీ ముత్యాల్‌రెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి సర్టిఫికెట్లు అందించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, మండల స్పెషలాఫీసర్ అప్పాజీ, డిప్యూటీ కలెక్టర్లు కృష్ణానాయక్, నాగమల్లేశ్వరి, భరద్వాజ్, ఎంపీడీఓడీ ప్రభాకర్‌నాయక్, డీటీ జె లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు జోజోడేకుమార్, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలకేంద్రంలోని గ్రామ సచివాలయం ఆవరణలో ఎంపీటీసీ భూమిరెడ్డి నాగార్జునరెడ్డి శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 119 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సునీత, మండల స్పెషల్ ఆఫీసర్ ఓబులమ్మ, తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంపీడీఓ యోగానందరెడ్డి పాల్గొన్నారు.

నార్పల: బండ్లపల్లి, దామలూరులో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ రాగే హరిత, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు 463 మందికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. సర్పంచులు స్వప్న, వెంకటనారాయణమ్మ, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామలూరు రాజగోపాల్, మండల ప్రత్యేక అధికారి మహమ్మద్ రఫీ,వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య,ఎంపీటీసీ శంకర్‌యాదవ్ తహసీల్దార్ సురేష్‌బాబు,ఎంఈఓ కృష్ణయ్య, ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: ముచ్చుకోట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆర్డీఓ మధుసూదన్ పలువురికి ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ లక్ష్మీనాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' పేదలకు వరం

గుంతకల్లు: సీఎం జగనమోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ నెల 30 వతేదీ వరకు సచివాలయాల్లో జగనన్న సురక్ష క్యాంపు ఏర్పాటు చేసి 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తామన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు మీ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఆర్డీఓ మధుసూదన్



బొందలవాడలో సర్టిఫికెట్ అందిస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, రాగే హరిత

క్లుప్తంగా

జగనన్న కాలనీలో నీటి సమస్య పరిష్కారం



నూతన బోరు వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, కాలనీ వాసులు

గుత్తి రూరల్: బసినేపల్లి జగనన్న కాలనీలో నీటి సమస్యతో గృహ నిర్మాణాల్లో జాప్యంతో పాటుగా ఇళ్లు నిర్మించుకున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచ్ మహబూబ్‌బీ, వైఎస్సార్‌సీపీ నేత షెక్షావలి నీటి సమస్య గురించి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే నూతన బోరు మంజూరు చేయించారు. దీంతో శనివారం నూతన బోరు వేయగా పుష్కలంగా నీళ్లు పడ్డాయి. నీటి సమస్య పరిష్కరించండంతో కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ హనుమంతు, సచివాలయ కన్వీనర్ మురళీధర్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, మస్తాన్, హరి, ముస్తఫా, పులికొండ, రాజా పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ప్రిన్సిపాల్ గోపాల్

గుంతకల్లు రూరల్: గుంటూరు జిల్లా వడ్డమూడి విజ్ఞాన్ యూనివర్శిటీలో నిర్వహించిన ఏక్ భారత్, శ్రేష్ట భారత్ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను శనివారం పట్టణంలోని శంకరానందగిరి డిగ్రీ కళాశాలలో అభినందించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ మాట్లాడుతూ జూన్ 15 నుంచి 28 వరకూ ఎన్‌సీసీ శ్రేష్ట భారత్ శిబిరం నిర్వహించారన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈ శిబిరంలో తమ కళాశాల నుండి ఐదుగురు ఎన్‌సీసీ విద్యార్థినిలు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా ప్రశంసాపత్రా అందించి విద్యార్థులను అభినందించారు.

బంగారు చైన్ అపహరణకు విఫలయత్నం

గుత్తి: పట్టణంలోని కేపీఎస్ థియేటర్ కాలనీలో శనివారం ఉదయం సక్రమ్మ అనే మహిళ మెడలోని బంగారు చైన్‌ను అపహరించడానికి ఓ చైన్ స్నాచర్ విఫలయత్నం చేశాడు. సక్రమ్మ నడుచుకుంటూ వెళుతుండగా ఓ చైన్ స్నాచర్ బైక్‌లో వచ్చి ఆమె మెడలోని బంగారు చైన్‌ను అపహరించడానికి విఫలయత్నం చేశాడు. అయితే ఆమె గట్టిగా కేకలు వేయడంతో చైన్ స్నాచర్ ఉడాయించాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పోలీసు అధికారులకు సన్మానం



సీఐని సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి: గుంతకల్లు రోడ్డు, కొజ్జేపల్లి సమీపంలో గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన పోలీసు అధికారులను ఆర్‌పీఎస్(రాయలసీమ విమోచన సమితి) నాయకులు శనివారం సన్మానించారు. పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ రామకృష్ణారెడ్డిలను శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. కార్యక్రమంలోఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, సభ్యులు కాశీరావు, గురు శంకర్, జ్ఞానేశ్వర్ రెడ్డి, కోటేశ్వరరావు, హరిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు నాణ్యతగా చేయాలి



మిడుతూరులో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీడీ వెంకటరత్నం

పెద్దవడుగూరు: ఉపాధి హామీ పనులు నాణ్యతగా చేయాలని డ్వామా ఏపీడీ వెంకటరత్నం పేర్కొన్నారు. శనివారం మిడుతూరు, పి.వీరన్నపల్లిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో కూలి డబ్బు పడుతుందని కూలీలు ఆందోళన పడాల్సిన పని లేదన్నారు. క్షేత్రస్థాయి సహాయకుడు చూపించిన కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ పుల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం



బాధితుడు వినోద్

గుత్తి రూరల్: ధర్మాపురంలో ఓ యువకుడు సెల్ఫీ వీడియో తీసుకొని శనివారం ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వినోద్ అనే యువకుడి భార్య గత నెల 10న ఇంటి నుంచి వెళ్లి పోయింది. భార్య ఆచూకీ కోసం బంధువులు, తెలిసిన వారి వద్ద గాలించినా లభించలేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన వినోద్ గ్రామ సమీపంలోని ఓ పొలం వద్దకు చేరుకొని సెల్ఫీ వీడియో తీసుకొని తన చెల్లి అంజలి, బావమరిది నాగార్జునకు పంపి పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతడిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధికి సహకరించండి

పామిడి: పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఈఓఆర్డీ బీవీ శశికళ ప్రజలను కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం వార్షిక గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఈఓఆర్డీ పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను తెలియజేశారు. ఈఓ చంద్రశేఖర్, మెప్మా టీఎంసీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పెన్షనర్లకు మెరుగైన సేవలు

గుంతకల్లు: పెన్షనర్స్‌కు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని రైల్వే ఆస్పత్రి రైల్వే ఆస్పత్రి చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ (సీఎంఎస్) ప్రభావతి గజలక్ష్మి పేర్కొన్నారు. ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ గుంతకల్లు డివిజన్ ఆధ్వర్యంలో డాక్టర్ డే కార్యక్రమాన్ని రైల్వే ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గుంతకల్లు డివిజన్ ప్రధాన కార్యదర్శి కే.సుంకప్ప సీఎంఎస్ ప్రభావతితో పాటు ఆస్పత్రిలోని డాక్టర్లు, నర్సులను శాలువాలు, పూలమాలలతో సన్మానించడంతోపాటు సేవా రత్న పురస్కారాన్ని అందజేశారు.

యర్రగుంటపల్లికి తాగునీరు

తాడిపత్రి: జన సంకల్ప్ ఫౌండేషన్ తరఫున యర్రగుంటపల్లిలోని పలు కాలనీలకు పైప్‌లైన్ ద్వారా తాగునీరు సరఫరా చేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దాసరి ఆనంద్ శనివారం తెలిపారు. ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న తోట నుంచి రూ.లక్షలు ఖర్చుతో పైప్‌లైన్‌తోపాటు ట్యాంకులు ఏర్పాటు చేసిన తాగునీరు అందించామన్నారు.

హనుమద్ వాహనంపై రుక్మిణీ పాండురంగస్వామి

పామిడి: పట్టణంలో రుక్మిణీ పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు హనుమద్ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. డబ్బేదార్ ఫిర్కా, రంగసుబే ఫిర్కా ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దిండి భజనల నడుమ రుక్మిణీ పాండురంగ స్వామి ఉత్సవ విగ్రహాలను హనుమాన్ వాహన సేవలో ఉంచి నగర ప్రదర్శన గావించారు.

నేడు బలిజల వివాహ పరిచయం

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని శ్రీకృష్ణదేవరాలయ కల్యాణ మండపంలో ఆదివారం బలిజ సంఘం ఆధ్వర్యంలో బలిజ కులస్తుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు రమణ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని ఉంటుందని పేర్కొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ



లబ్ధిదారులతో ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి

గుంతకల్లు రూరల్: కసాపురానికి చెందిన 34 మందికి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. 90 రోజుల పథకం కింద గ్రామంలోని 270 సర్వే నంబర్‌లో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను కేటాయించారు. మాజీ సర్పంచ్ తిక్కస్వామి, నేతలు రామాంజనేయులు, అంజి పాల్గొన్నారు.

పట్టు పరిశ్రమపై శిక్షణ

పెద్దవడుగూరు : క్రిష్టిపాడు రైతు భరోసా కేంద్రంలో శనివారం పట్టు పరిశ్రమపై రైతులకు శిక్షణ ఇచ్చారు. పట్టు పరిశ్రమ శాఖ ఏడీ ఆంజనేయులు, ఎస్ఓ శ్రీనాథ్‌రావు మాట్లాడుతూ పట్టు రైతులను ప్రభుత్వం అన్నివిధాలుగా ప్రోత్సహిస్తోందన్నారు. ఈసందర్భంగా పట్టుశాఖ అందించే వివిధ పథకాలను వివరించారు. వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, సర్పంచ్ శివకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ మునయ్య, వీఎస్ఏ సునీత, రైతులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



చెక్కు అందిస్తున్న ఎంపీ రంగయ్య, ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు: మహిళల అభ్యున్నత ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం మెప్మా ఆధ్వర్యంలో జగనన్న పాలనలో సుస్థిర జీవనోపాధుల కల్పన కింద ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ సంక్షేమానికి తమ ప్రభుత్వ పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం అర్బన్ మార్కెట్‌లోని ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మృదుల మహిళ సంఘం రూ.10 లక్షలు, జీవన జ్యోతి సంఘానికి మంజురైన రూ.7లక్షల చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్పర్సన్ ఎన్.భవాని, కమిషనర్ మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్.రామలింగప్ప, జోనల్ ఎస్సీ సెల్ ఇన్‌చార్జ్ జింకల రామాంజినేయులు, మెప్మా టీపీఆర్ఓ మోహన్, సీఓ మధు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు సంఘీభావం

గుంతకల్లు: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ శనివారం గుంతకల్లు నుంచి కాశీకి బీకే శివ అనే యువకుడు పాదయాత్ర చేపట్టారు. ఎంపీ తలారి రంగయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.గాదిలింగేశ్వరబాబు, వాల్మీకులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించి న్యాయం చేయాలని వాల్మీకులు డిమాండ్ చేశారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

పెద్దవడుగూరు : లక్ష్ముంపల్లి సమీపంలో బైక్‌పై నుంచి పడి ఓవ్యక్తి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. భీమునిపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జునరెడ్డి పెద్దవడుగూరు నుంచి స్వగ్రామానికి బయలుదేరాడు. లక్ష్ముంపల్లి సమీపంలో ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు అతడిని అనంతపురం తరలించారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

తాడిపత్రి అర్బన్: స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శనివారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యుడు విష్ణుమూర్తి, ప్రముఖ పంటి వైద్యులు మహ్మద్ అల్తాఫ్‌ను ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సురేంద్రనాథ్ మాట్లాడుతూ వైద్యులు ప్రాణదాతలన్నారు. వాసవీ క్లబ్ సభ్యులు ప్రసాద్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పామిడి: స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో శనివారం డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి ఎల్లప్ప, వైద్యులను ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాకే గోవిందు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

తాడిపత్రి: వంగనూరు సచివాలయం వద్ద శనివారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 60 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వైద్యాధికారి మధుసూదనరాజు తెలిపారు. ఇందులో 10 మందికి అనంతపురంలోని నందార నేత్ర వైద్యశాలలో ఈ నెల 10 న శస్త్ర చికిత్స నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా గుర్రం రవి



తాడిపత్రి అర్బన్: మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌గా గుర్రం రవి శనివారం బాధ్యతలు చేపట్టారు. కమిషనర్‌కు మున్సిపాలిటీ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అక్కడున్న సిబ్బందిని ఒక్కొక్కరిని పరిచయం చేసుకున్నారు.

పత్తి పంటకు బీమా ఇవ్వాలి

పెద్దవడుగూరు : పత్తి పంటకు బీమా ఇవ్వాలని సీపీఐ మండలకార్యదర్శి వెంకట్రాముడు, సీనియర్ నాయకులు నారాయణ, సూర్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. గతేడాది పత్తి రైతులు దారుణంగా నష్టపోయారని, వారిని ఆదుకోవాలన్నారు.

సచివాలయ సర్వేయర్‌కు సన్మానం

శింగనమల: ఆకులేడు సచివాలయంలో సర్వేయర్‌గా పని చేస్తున్న సాదిక్‌ఆలీ రొద్దం మండలానికి బదిలీపై వెళ్లడంతో శనివారం సచివాలయం సిబ్బంది అతడిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మల్లెల సుబాషిణి, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ సీజ్

తాడిపత్రి అర్బన్: సజ్జలదిన్నె నుంచి శనివారం అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు.డ్రైవర్ శ్రీనివాసులను అదుపులోకి తీసుకోవడంతో పాటు టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు నిమిత్తం రూరల్ పోలీసులకు అప్పగించినట్లు సెబ్ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు నగదు పురస్కారం



మహ్మద్ ఆసిఫ్‌కు నగదు అందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

తాడిపత్రి అర్బన్: పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. స్థానిక శ్రీసుధా శ్రీరాముల ఉన్నత పాఠశాలలో 519 మార్కులు సాధించిన ఎస్.మహ్మమద్ ఆసిఫ్‌కు రూ.8వేలు, 477 మార్కులు సాధించిన ఎం.కుసుమకు రూ.6 వేలను పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కత్తి లక్ష్మీనారాయణరెడ్డి అందించారు. హెచ్‌ఎం ప్రసాద్, పెన్షనర్లు అశ్వర్థరెడ్డి, వీరారెడ్డి, విశ్వభారతి, హనుమంతరెడ్డి, రంగయ్య, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

షిర్డీ సాయిబాబా గ్రామోత్సవం

తాడిపత్రి అర్బన్: గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం షిర్డీ సాయిబాబా గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శివాలయం వీధిలోని సాయిబాబా ఆలయంలో స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్ఠించి పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున బాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

రక్తదానం శిబిరానికి స్పందన



శిబిరంలో పాల్గొన్న చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు

గుంతకల్లు: పట్టణ ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నారీశక్తి మహిళల మెగా వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమున్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా 61 మంది రక్తదానం చేసినట్లు సమితి వ్యవస్థాపకుడు మంజుల వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్, ఇన్నర్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు

యాడికి: ఇటీవల వి. కొట్టాలపల్లెలో టీడీపీ ప్రచారంలో పాల్గొన్న నగరూరు ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు శ్రీనివాసయాదవ్‌కు పాఠశాల హెచ్ఎం కుళ్లాయప్ప ద్వారా షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు డిప్యూటీ డీఈఓ శంకర్ ప్రసాద్ శనివారం తెలిపారు. విచారణ జరిపి 3 రోజుల్లో ఉపాధ్యాయుడి నుంచి వివరణ తీసుకోవాలని సూచించామన్నారు.